అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 224. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ శనివారం.24.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## 'నేషనల్ హెరాల్డ్' కేసులో ట్విస్ట్

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: దేశవ్యాప్తంగా చర్చకు దారి తీసిన నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నది. ఈ కేసులో దర్యాప్తు జరుపుతున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. కోర్టులో తాను దాఖలు చేసిన చార్జిషీటులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును చేర్చినట్టు తెలుస్తున్నది. ఆయనతో పాటు పవన్‌కుమార్ బన్సల్, దివంగత నాయకుడు, సోనియా గాంధీ రాజకీయ సలహాదారు అహ్మద్‌పటేల్‌ల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. వీరు రాజకీయ ప్రయోజనాలు, పదవులు వంటి హామీలతో.యంగ్ ఇండియా సంస్థకు నిధులు రాబట్టారని ఈడీ ఆరోపిస్తున్నది. రేవంత్‌రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో యంగ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్‌కు పలువురి నుంచి ఈ విధంగా నిధులను రాబట్టారనిఈడీ వివరించింది.దర్యాప్తు సంస్థ తన చార్జిషీట్‌లో వీరి పేర్లు చేర్చినప్పటికీ.. నిందితులుగా మాత్రం పేర్కొనలేదు. నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్‌లతో పాటు మరో ఐదుగురు పేర్లను ఈడీ ఇప్పటికే తన చార్జిషీట్‌లో నిందితులుగా చేర్చిన విషయం విదితమే.

## మైసూర్'పాక్' పోయి 'శ్రీ' వచ్చే..!

హైదారాబాద్:అమృత్ తెలంగాణ: పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ మధ్య ఉద్రికత్తలు పెరిగిపోయి..పరస్పరం దాడి చేసుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆదేశానికి చెందిన పేర్లుతో ఉన్న ప్రాంతాలపై, సంస్థలపై, పలు దుకాణాలపై భారతీయుల తమ అసంతృప్తిని వెలిబుచ్చారు.ఈ సమయంలో నెట్టింట మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. రాజస్థాన్‌లోని జైపుర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని అంజలీ జైన్ మాట్లాడుతూ..“దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నాం” అని తెలిపారు.

# అభివృద్ధే మా లక్ష్యం



జహీరాబాద్ : అమృత్ తెలంగాణ: ”ఎన్నికలప్పుడే రాజకీయాలు ఉంటాయి. మిగతా సమయంలో రాష్ట్ర సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తాం. అందుకోసం ప్రధాని మోడీని ఒక్కసారి కాదు 50 సార్లు అయినా కలుస్తాం. దీనిపై ఎవరేం అనుకున్నా మాకు ఇబ్బంది లేదు. అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల మధ్య సమన్వయం అవసరం. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి కేంద్ర సాయాన్ని కోరతాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి, జహీరా బాద్ పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొ న్నారు. జహీరాబాద్ నియోజకవర్గం లో రూ.100 కోట్లతో నిర్మించిన 9 కిలోమీటర్ల గ్రీన్ కారిడార్ నిమ్జ్ రోడ్డు, రూ.100 కోట్లతో జహీరాబాద్ పట్టణంలో నిర్మించిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించారు. చిరాగ్‌పల్లి–ఇప్పపల్లి గ్రామాల మధ్య రూ.20 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మెప్మా పథకం కింద రూ.18 కోట్ల విలువ చేసే చెక్కులను ఆయా సంఘాలకు అందజేశారు. రూ. 126 కోట్ల బ్యాంక్ లింకేజీలను కూడా వివిధ మహిళా సంఘాలకు అందించారు. అనంతరం పస్తాపూర్ వద్ద జరిగిన బహిరంగసభలో సీఎం మాట్లాడుతూ.. 1984లో ఇక్కడి నుంచి ఎంపీగా ఎన్నికైన ఇందిరాగాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టినట్టు గుర్తు చేశారు. మెదక్ జిల్లా అంటే ఇందిరమ్మ.. ఇందిరమ్మ అంటే మెదక్ జిల్లా.. గుర్తుకు వస్తుందని అన్నారు. ఈ ప్రాంతంలో ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందన్నారు. 2014లో నిమ్జ్‌ను తమ ప్రభుత్వమే ఏర్పాటు చేసిందని, రాష్ట్ర విభజన అనంతరం వచ్చిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు. నిమ్జ్ భూ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నిమ్జ్‌లో మొత్తం 5612 కుటుంబాలు భూములు కోల్పోయాయని, వారందరికీ వారు కోరుకున్న చోట ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆ కుటుంబాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయించి, అందరికీ ఇండ్ల పట్టాలు అందించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అందుకోసం తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బీహెచ్‌ఈఎల్, బీడీఎల్, ఇక్రిశాట్ లాంటి పరిశ్రమలు వచ్చాయని, నేడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిమ్జ్ వచ్చినట్టు చెప్పారు. ఆటోమొబైల్ ఇండస్ట్రీలు తీసుకువచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని తెలిపారు. నిమ్జ్‌లో హుందాయ్ సంస్థకు 450 ఎకరాలు కేటాయించామని, త్వరలోనే కార్ల ఉత్పత్తిని ప్రారంభిస్తారని అన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీగా జహీరాబాద్ ఉంటుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజురు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధికి ప్రత్యేక సమావేశం నిర్వహించి అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. సింగూరును ఎకో టూరిజంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

అన్ని వర్గాలకు న్యాయం.. నిండు మనసుతో దీవించండి

రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వాన్ని నిండు మనసుతో దీవించాలని అన్నారు. యువత, నిరుద్యోగులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రయివేటు సంస్థల్లో లక్ష ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. రూ.మూడు లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్టు చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెంచి, ఆ ఆదాయాన్ని పేదలకు పంచాలన్నదే తమ ఉద్దేశమన్నారు. లక్ష మిలియన్ ఎకనామీ సాధించడం, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాబోయే రోజుల్లో నిత్యావసర సరుకుల పంపిణీ కూడా మహిళలకే అప్పగించనున్నట్టు తెలిపారు. కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే.. ఆ కుటుంబం మొత్తం విద్యావంతులుగా మారే ఆస్కారం ఉందన్నారు.. హైదరాబాద్‌ను న్యూయార్క్‌లా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖ, మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ సురేశ్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, మదన్‌మోహన్, లక్ష్మీకాంత్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర సలహాదారు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, సెట్విన్ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, టీఎస్ ఐడీసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ మహమ్మద్ సహీం, మాజీ టీఎస్‌ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించిన సీఎం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మచ్నూర్ గ్రామ సమీపంలో రూ.26 కోట్లతో నిర్మించిన నూతన కేంద్రీయ విద్యాలయ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కరచాలనం చేశారు. విద్యాలయ ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు.

అధికారంలో లేకపోయినా ప్రజల్లోనే..

అధికారంలో ఉన్నప్పుడే కాదు.. అధికారంలో లేకపోయినా ప్రజల్లో ఉండాలి. నేను జెడ్పీటీసీ నుంచి అనేక పదవుల్లో పనిచేశాను. అధికారంలో లేకపోయినా ప్రజల్లోనే ఉన్నాను. మాజీ సీఎం కేసీఆర్ అధికారం పోగానే ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు. కేసీఆర్ తన 40 ఏండ్ల రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తే బాగుంటుంది. వారి అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మెరుగైన అభివృద్ధికి కృషి చేస్తాం – ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## రాష్ట్రంలో తొలి కరోనా కేసు



కూకట్‌పల్లి :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో తొలి కరోనా కేసు నమోదైంది. మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలోని వివేకా నంద నగర్‌కు చెందిన ఓ వైద్యునికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్టు అధికా రులు ధ్రువీకరించారు. కూకట్‌పల్లిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో పల్మనాలజిస్ట్ (శ్వాసకోస డాక్టర్)గా పని చేస్తున్న ఆ డాక్టర్ నిత్యం రోగులకు ఓపీ చూస్తుండేవారు. ఈ సమయంలో రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతుండటంతో అనుమానం వచ్చి ఆర్టీపీసీఆర్ టెస్టు చేయగా పాజిటివ్ వచ్చింది. ఈ విషయాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ అధికారికంగా ధ్రువీకరించారు. కాగా ఆ వైద్యుడు ఐదు రోజులుగా కోవిడ్ ఐసోలేషన్‌లో ఉన్నారు. కాంటాక్ట్ ట్రేసింగ్ చేయగా.. ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు, ఇతరుల్లో ఎలాంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆ వైద్యునికి ఎలాంటి లక్షణాలు లేవు. పూర్తిగా కోలుకున్నారు. నియంత్రణా చర్యలు పాటించాలని వైద్యులు సూచించారు. ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు.

లక్షణాలు కనిపిస్తే వెంటనే తెలపాలి : డీఎంఅండ్‌హెచ్‌ఓ ఉమాగౌరీ

ఎవరికైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యారోగ్య శాఖకు తెలియజేయాలని మేడ్చల్–మల్కాజిగిరి డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరీ సూచించారు. భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని తెలిపారు. తమ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ, పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.

## నైపుణ్య రాజధానిగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలి




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నైపుణ్య రాజధానిగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యార్థులు డిగ్రీ పట్టా పొందగానే వారు ఉద్యోగాలు పొందేలా నైపుణ్యాన్ని పెంపొందిం చాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించడం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే లక్ష్యంతో ఉన్నత విద్యామండలి –నాస్కామ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, నాస్కామ్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సీఈవో అభిలాష గౌర్ ఒప్పందంపై మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల రాష్ట్రంలోని విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు మెరుగుప డతాయని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం తోపాటు నైపుణ్యాన్ని పెంపొందిం చాలని సూచించారు. అప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభిం చామనీ, దాని వల్ల విద్యార్థులకు మేలు కలుగుతుందని చెప్పారు. ఇంజినీరింగ్ తోపాటు పాలిటెక్నిక్ విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంచాలని కోరారు. నైపుణ్యం పెంచే దిశగా పాలిటెక్నిక్ కోర్సుల కరికు లమ్‌లో మార్పులు చేయాలని సూచిం చారు. సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న మార్పులకనుగుణంగా జేఎన్టీయూహెచ్ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. అందుకోసం ఒప్పందాలు కుదుర్చుకుని విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నైపుణ్యం, సాంకేతికతను అందించాలని కోరారు. బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బీఎఫ్‌ఎస్ఐ) ని ప్రారంభించామనీ, దాని ద్వారా ఇంజినీరింగ్‌లో ఐదు వేల మందికి, సాధారణ డిగ్రీలో ఐదు వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా అభివృద్ధి చేశామన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పరిశ్రమలు, విద్యాసం స్థలు, విశ్వవిద్యాలయాల మధ్య సమన్వయం ఉండాలని కోరారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాన్ని విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఇటికాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, వీసీలు టి కిషన్‌కుమార్‌రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, ఎ గోవర్ధన్, ప్రతాప్‌రెడ్డి, ఓయూ రిజిస్ట్రార్ నరేశ్‌రెడ్డి, నాస్కామ్ ప్రతినిధులు సంధ్యా సితార, శ్రీక్షం, శ్రీనివాసన్,రవికుమార్, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

## కాళేశ్వరంలోఅక్రమాలు...తేల్చేందుకే జ్యుడీషియల్ కమిషన్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరంలో అక్రమాలు తేల్చడానికే గొప్ప పేరున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకపోతే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని మంత్రి ప్రశ్నించారు. న్యాయ విచారణ కమిషన్‌ను తప్పుపడుతూ మాట్లాడటం సరికాదనీ, ఇందిరాగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. ప్రాజెక్టులోని అవినీతి, అవకతవకల నిగ్గు తేల్చడానికి, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు జ్యుడీషియల్ కమిషన్ నియమించామని చెప్పారు. ”బాంబులు వేశారని చెబుతున్నారనీ, అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదు. ఇప్పుడు కమిషన్ ముందు కూడా ఆ విషయం చెప్పండి. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. బీఆర్ఎస్ నేతలు జేబులు నింపుకునేందుకే మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతాన్ని మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు నిర్మించారు. నాలుగురెట్లు ఖర్చును పెంచిన ఈ ప్రాజెక్టులో అదనపు ఆయకట్టు నామమాత్రంగానే పెరిగింది. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. బీఆర్ఎస్ ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని కూడా ఆ సంస్థే చెప్పింది. ప్రాజెక్టును పున:వినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలి” అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నోటీసులకు బీఆర్ఎస్ నాయకులు వణికిపోయి వికృత, వికార చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టు వ్యయం రూ.84 వేల కోట్లతో ప్రారంభించి రూ. 1.20 లక్షల కోట్లకు చేర్చారని కాగ్ చెప్పిందని అభిప్రాయపడ్డారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని తప్పుడు ప్రచారం చేసి ప్రాజెక్టు ప్రాంతాలను మార్చారని విమర్శించారు. ఎన్డీఎస్ఏపై విమర్శలు చేసినందుకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. రూ. 38 వేల కోట్లతో పూర్తయ్యే తుమ్మిడిహెట్టిని వదిలేసి రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు పెట్టిన డబ్బుతో ఎస్ఎల్‌బీసీ, సీతారాంసాగర్, డిండి ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అసలు ప్రాజెక్టు ఫౌండేషన్‌లో తప్పులు జరిగాయని నిపుణులు చెబుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తప్పు చేయకపోతే కమిషన్ ముందు హాజరుకావాలని సూచించారు.

## రైతాంగాన్ని కాపాడుకునేందుకు సమిష్టిగా పనిచేస్తాం..




అమృత్ తెలంగాణ:ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పౌర సరఫరాల శాఖ మంత్రుల సమావేశం ఇవాళ హైదరాబాద్ లో జరిగింది. ఎర్రమంజిల్‌లోని ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ భవనంలో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరురాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత ఏర్పడిన పౌర సరఫరాల విభజన, పరస్పర సహకార అంశాలపై చర్చలు జరిగాయి. విభజన ఒప్పందం ప్రకారం హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ భవనం ఏపీఎస్సీఎస్సీఎల్ కు కేటాయించబడింది. ప్రస్తుతం ఈ భవనంలోని 2వ, 3వ, 4వ, 5వ అంతస్తులను తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ అద్దెకు తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించగా, ఈ అద్దె ఒప్పందంపై ఇరుపార్టీల మధ్య ఇవాళ MOU పై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. రైతాంగాన్ని కాపాడుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి అన్నారు.

## కేసీఆర్ కు రాసిన లేఖపై స్పందించిన కవిత




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖ లీక్ కావడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్‌ను దేవుడితో పోల్చిన ఆమె, ఆయన చుట్టూ కొందరు దెయ్యాలు ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేసీఆర్‌కు లేఖ రాసిన మాట వాస్తవమేనని కవిత అంగీకరించారు. సుమారు రెండు వారాల క్రితమే ఈ లేఖ రాసినట్లు ఆమె తెలిపారు. అయితే, ఆ లేఖలో తన వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదని, కేవలం పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను మాత్రమే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశానని స్పష్టం చేశారు. “ఆ లేఖ నాదే, అందులో నా వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదు. కార్యకర్తల అభిప్రాయాలు మాత్రమే చెప్పాను” అని కవిత పేర్కొన్నారు. అంతర్గతంగా తాను రాసిన లేఖ బయటకు రావడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వెనుక కచ్చితంగా కుట్ర ఉందని ఆరోపించారు.

## పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలి - ఆడే గజేందర్



ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : బోథ్ నియోజకవర్గ కేంద్రంలో పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొంటారుబి అదే విధంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదేశాల మేరకు బోథ్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో మన ప్రియతమా నాయకుడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు MLC బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు

## జొన్నల రైతులకు భరోసా కల్పించిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



రైతులకు అన్నం పెడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రైతులు ఎవరో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.. ప్రభుత్వంతో మాట్లాడి జొన్నలు కొనుగోలు చేయించే బాధ్యత నాది శుక్రవారం జైనథ్ మండలం మార్కెట్ యార్డ్ ను సందర్శించి రైతులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆదివారం మార్కెట్ కి వచ్చి జొన్న పంటలు అమ్మడానికి వచ్చి ఐదారు రోజులు వేచి చూడాల్సిన పరిస్థితి చాలా బాధాకరమన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులతో పాటు హైదరాబాద్ ఉన్నత స్థాయి అధికారులకు మాట్లాడడం జరిగిందన్నారు. అవసరమైతే రాత్రి సైతం కొనుగోలు చేపట్టాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో అకాల వర్షంతో తీసుకొచ్చిన జొన్నలు తడిసిపోవడంతో రైతులు కు ఇబ్బందుల అవుతాయన్నారు. రైతులకు ఉన్నటువంటి ఇబ్బందులను దూరం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన ప్రాంతాల రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. అయితే కొంతమంది దళారులు పక్క మహారాష్ట్ర నుండి జొన్నలు తెస్తున్నారని సమాచారం వచ్చింది అన్నారు. వేల క్వింటాల జొన్నలు మహారాష్ట్ర నుంచి వచ్చిన కారణంగా మన రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర నుంచి జొన్నలు వస్తున్నాయని సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రైతులంతా కూడా ఈ యొక్క కొనుగో కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్నాయని వీలైనంత త్వరగా జొన్నలు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ భరోసా కల్పించారు. ప్రభుత్వం కేటాయించిన డేట్ల ప్రకారం జొన్నలు మార్కెట్ కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. మార్కెట్ యాడ్ వచ్చిన రైతులకు గత కొన్ని రోజులుగా పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈరోజు గౌరవ ఎమ్మెల్యే స్వయంగా రైతులకు భోజనం వడ్డించడం జరిగింది కార్యక్రమంలో నాయకులు రత్నాకర్ రెడ్డి. అశోక్ రెడ్డి. రాకేష్ రెడ్డి. సుభాష్. ప్రతాప్. రమేష్. ఆకుల ప్రవీణ్ తదితరులు నాకు

## కలెక్టరేట్‌కు ప్రత్యేక బస్సు సర్వీసు




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా కలెక్టరేట్‌కు ప్రజలకు, అధికారులకు సౌకర్యంగా ఉండే విధంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసు ప్రారంభించింది. ప్రతి రోజు ఉదయం 10 గంటలకు, సాయంత్రం 5 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ఈ సర్వీసు నడపనున్నట్టు అధికారులు తెలిపారు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహాలక్ష్మి గుడి పరిసర ప్రాంత పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఇతర ప్రజలకు ఈ సర్వీసు ఉపయుక్తంగా మారనుంది. ఈ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

## ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

### ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్



బనవత్ గోవింద్ నాయక్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ : ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ అన్నారు. నిర్మల్ జిల్లా :నచ్చన్ ఎల్లాపూర్ వద్ద జరిగిన ఘటనను కొందరు వక్రీకరించి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్న ఎమ్మెల్యే పై ఇష్టారాజ్యంగా సోషల్ మీడియాలో అవాకులు చవాకులు మాట్లాడితే సహించేది లేదని మండిపడ్డారు. రైతులపై ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఒక ప్రధాన పత్రికలో వార్తలు రాయించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, తడిసిన వడ్లు కూడా కొనుగోలు చేసి రైతులను కడుపులో పెట్టుకుంటామని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారే తప్ప ఎక్కడ కూడా కించపరిచే మాటలు మాట్లాడలేదని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు..

## నిర్మల్ బాక్సర్లు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : మంచిర్యాలలో మే 24 నుంచి 26 వరకు జరుగనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్, బాల, బాలికల బాక్సింగ్ పోటీలకు నిర్మల్ జిల్లా నుండి పలు విభాగాలలో క్రీడాకారులు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో అండర్-17 కేటగిరీలో నికిత (44-46), అక్షిత (46-48), కీర్తన (48-50), అభినయ (52-54), శ్రావణి (58-60) ఎంపిక చేశారు. బాలుర విభాగంలో అండర్-14 కేటగిరీలో దీక్షిత్ (40-42), కృషి రెడ్డి (42-44), శౌర్యన్ రెడ్డి(48-50)అలాగేఅండర్-17లోఅభిలాష్ (44-46)బరువులలో పాల్గొననున్నారని నిర్మల్ జిల్లా బాక్సింగ్ సెక్రటరీ,కోచ్ స్వామి తెలిపారు. జిల్లాను గర్వపెట్టేలా ఈ క్రీడాకారులు ప్రతిభ కనబర్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జిల్లా క్రీడాధికారి శ్రీకాంత్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్, బాక్సింగ్ సంఘ అధ్యక్షుడు శ్రీధర్, కార్యవర్గ సభ్యులు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## భారీ వర్షాలకు కోతకు గురైన కల్వర్టు మట్టి ..




కమ్మర్ పల్లి :అమృత్ తెలంగాణ: వర్షాకాలం ఆరంభమే కాలేదు చెడగొట్టు వానల రూపంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు కల్వర్టులు కోతకు గురవడం మొదలయ్యాయి. అధికారులు తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకోవడంతో తరచు వరదల తాకిడికి రోడ్లు, కల్వర్టులు కోతకు గురవుతూనే ఉన్నాయి. శాశ్వత ప్రతిపాదికన పనులు చేసి ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు. మండల కేంద్రం నుండి ఉప్లూర్ గ్రామానికి వెళ్లే దారిలో వరద కాలువ దిగువ భాగంలో బిటి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు కోతకు గురైంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కమ్మర్ పల్లి గ్రామం నుండి వచ్చే వర్షపు వరద నీటి తాకిడికి కల్వర్టు పై నుండి వరద నీరు పారి కల్వర్టు వద్ద రోడ్డు పక్కన పెద్ద ఎత్తున మట్టి కోతకు గురైంది. గత కొన్ని సంవత్సరాలుగా పతి వర్షాకాలంలో కురిసే భారీ వర్షాలకు, తుఫానుల వల్ల పడే భారీ వర్షాలకు ఈ కల్వర్టు వద్ద రోడ్డుతో పాటు కల్వర్టు మట్టి కోతకు గురవుతూనే ఉంది. కల్వర్టు వద్ద మట్టి కూతకు గురవడంతో పెద్ద గుంత ఏర్పడింది. గతంలో ఈ కల్వర్టు వద్ద ఏర్పడ్డ పెద్ద బుంగను అధికారులు మొరం నింపి చదును చేశారు. అధికారులు ఇలా మొరం నింపడం, భారీ వర్షాల మూలంగా వచ్చే వరద నీటి తాకిడికి ఆ మట్టి కొట్టుకుపోయి బుంగ ఏర్పడడం ఓ ఆనవాయితీల మారింది. కలవట్ వద్ద కాకుండా కొద్ది దూరంలో రోడ్డు ప్రక్కన కూడా రోడ్డును అనుకోని మట్టి కోతకు గురవ్వడంతో అక్కడ కూడా పెద్ద గుంత ఏర్పడింది. ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులకు భారీ వర్షాలు కురిసిన ప్రతిసారి కోతకు గురై ఏర్పడే ఈ గుంతలు ప్రమాదకరంగా మారుతున్నాయి. గతంలో రాత్రి సమయంలో ఈ రోడ్డు గుండ పయనించిన వాహనదారులు కల్వర్టు వద్ద ఏర్పడ్డ గుంతలో పడిన సందర్భాలు ఉన్నాయి.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ , పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ , మండల, బ్లాక్ , పట్టణ , జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు అతిధులు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకోసం కష్టపడే నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రతీ పదవికి ఐదు చొప్పున అప్లికేషన్లు స్వీకరించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు .అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. పార్టీ ఆదేశాను సారం పని చేయాలని పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా కార్యకర్తల ప్రవర్తన ఉంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ విషయంలో ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ కాదని పార్టీకి అందరూ సమానమే అన్నారు. పార్టీ పటిష్టతే అందరి లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి మరియు అడ్డి భోజా రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి. శ్రీధర్, ఆదిలాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, మావల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి చంద్రశేఖర్, మావల వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, ఆదిలాబాద్ రూరల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగన్న, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఎల్టి. భోజా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుధాకర్ గౌడ్, ఆదివాసీ నాయకురాలు గంటు బాయి, మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ,అట్ల గోవర్ధన్, మాజీ సర్పంచ్ రాజారెడ్డి రెడ్డి, కుదురుపాక సురేష్, మరసుకోలా గౌతమ్,




సమావేశంలో మాట్లాడుతున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

మరసుకోలా అశోక్,కొరటి ప్రభాకర్, ప్రవీణ్, కిష్టయ్య సుధాకర్ గౌడ్ నాగన్న,ఫెరోజ్ ఖాన్ సమ్ము భాయ్ రహీమ్, ఆఫ్సార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లికి హాజరైన ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్

మద్నూర్: అమృత్ తెలంగాణ:మహారాష్ట్ర దేగ్లూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సిరిసెట్టివార్ మొగులాజి కుమార్తె పెళ్లి దేగ్లూర్ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభో గంగ నిర్వహించిన పెళ్లి శుభ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ హాజరై వధూవరులకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ పెళ్లికి దేగ్లూర్ అమ్మాయి మద్నూర్ అబ్బాయి దేగ్లూర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ సిరి శెట్టి వారు మొగలాజి మహారాష్ట్రలోనే కాకుండా తెలంగాణ సరిహద్దు జుక్కల్ బాన్సువాడ నియోజకవర్గాల రాజకీయ నాయకులతో పాటు బంధుమిత్రులందరికీ మంచి పరిచయమున్న వ్యక్తి. దీనితో అతని కుమార్తె పెళ్లి ఇరు రాష్ట్రాల ప్రజలకు చూడదగిన విధంగా నిర్వహించారు. ఈ పెళ్లి కి నాందేడ్ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని జుక్కల్ బాన్సువాడ నియోజకవర్గం చెందిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ పెళ్లికి వేలాదిగా జనాలు హాజరు కావడం ఇరు రాష్ట్రాల బంధుమిత్రులంతా ఇంత పెద్దగా పెళ్లి చూడడం ఇదే మొదటిసారి అని పేర్కొనడం జరిగింది.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్, శాసన సభ్యులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కృషితో మంచి ఫలితాలు సాధించారని, వారి విజయంలో భాగస్వాములైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గర్వంగా ఉందని, భవిష్యత్తులో మరింత స్థాయిలో రాణించి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, పదవ తరగతిలో గొప్ప ఫలితాలు సాధించడం అభినందనీయమని, క్రమశిక్షణతో విద్యను కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రతిభ చూపుతున్నారు అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, ప్రజాప్రతినిధులు

జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాధికారి పి. రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగ జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : బక్రీద్ పండుగ , రొడ్ సేఫ్టీ, డ్రగ్స్ పై జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు . బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ముస్లిం మతపెద్దలు, మున్సిపల్, పంచాయతీ, పోలీసు అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూబక్రీద్ పండుగను శాంతియుత వాతావరణం లో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. వచ్చే నెల 7 వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని మసీదు, ప్రతి ఈద్గా దగ్గర పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, నీటి సదుపాయాన్ని కల్పించాలని , ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు వెటర్నరీ అధికారులు ధ్రువీకరించిన జంతువులను మాత్రమే వినియోగించాలని, వాహనాల్లో తరలించే జంతువులకు అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వెస్టేజ్ ట్రాక్టర్ లో వేసినపుడు దానిపై కవర్ వేసి ఉంచాలని మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. 8 చేక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే, ఎలాంటి సమాచారం అయినా 100 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలనీ అన్నారు. సుప్రీంకోర్టు రోడ్డు భద్రతా కమిటీ (SCCORS) ఆదేశాలు – 1988 మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 215 ప్రకారం రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాలలోని ప్రతి జిల్లాకు జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్యులకు సంబంధించి సమావేశం నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, నిర్దేశిత వేగ పరిమితులలో డ్రైవ్ చేయండి, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం లాంటి భద్రతా చర్యలు పాటించాలని ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను గుర్తించి వాటిని తొలగించడం లేదా తగ్గించడం చేయాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన చర్యలు డ్రైవర్ కు ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని, వాహనాల కండిషన్ ప్రతి సంవత్సరం పరిశీలించడం జరుగుతుందని ఫిట్నెస్ ముందు అన్ని బ్రేకులు క్లచ్లు పరిశీలించి రెన్యువల్ చేస్తాం ట్రావెల్స్ వాహనాలలో లోడు ఎక్కువగా ఉండటం ఉందా చూస్తాను డీసీఎం వ్యాన్ లో ట్రావెల్ చేయవద్దు ప్రమాదాలు జరుగుతాయి పెళ్లిలకు శుభకార్యాలకు డిసెం వ్యాన్లు ఆర్టీసీ బస్సులు ఇకపై డ్రాప్స్ పద్ధతిలో పంపించడం జరుగుతుంది క ఆర్టీసీ బస్సులు సేఫ్టీ ఉంటుంది ఆర్టిసి బస్సులను వినియోగించుకోవాలని RTC డీఎం కలెక్టర్ కు వివరించారు.. ఈ కార్యక్రమంలో RTO శివపల్లి, NHAI రావు, సబ్ కలెక్టర్ యువరాజ్, డీఎస్పీ జీవన్ రెడ్డి,rdo వినోద్ కుమార్, సంభందిత అధికారులు, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# జెడ్పిహెచ్ఎస రణదీవ్ నగర్ నందు కేపి ఐఏఎస్ అకాడమీ 21 సెంచరీ వారి ద్వారా 8 నుంచి 12వ తరగతి విద్యార్ధిని విద్యార్థులకు ఉచిత శిక్షణ నైపుణ్య కార్యక్రమం






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : జెడ్పిహెచ్ఎస్ రణదీవ్ నగర్ నందు కేపి ఐఏఎస్ అకాడమీ 21 సెంచరీ వారి ద్వారా 8 నుంచి 12వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ నైపుణ్య కార్యక్రమాల ప్రారంభోత్సవానికి సంబంధించిన పోస్టర్ జిల్లా కలెక్టర్ రాజేష్ షా ,ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రదీప్ , భవాని శంకర్ , సీఈవో విశ్వనాథ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గంగాసాగర్ గ, మండల విద్యాశాఖ అధికారి ఉదయ్ రావు , పాఠశాల విద్యార్థులు గుడిహత్నూర్ మండలం ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పోస్టర్ లాంచింగ్ కార్యక్రమం తో పాటు విద్యార్థులు రాబోయే రోజుల్లో పోటీ పరీక్షలు ఏ విధంగా ఎన్నుకోవాలి పోటీ పరీక్షల యొక్క తీరుతునుల గురించి జిల్లా కలెక్టర్, వక్తలు మాట్లాడడం జరిగింది

# ఎడ్ బిడ్ లో భూవివాదంపై విచారణ

ముధోల్ :అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో శుక్రవారం రోజు భూవివాదం పై భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్ లు విచారణ జరిపారు. కొంతమంది తన భూమి ని ఆక్రమించి ఇండ్లు నిర్మించుకున్నారని బాధితుడు కొందపురం సాయన్న ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పిర్యాదు చేశారు. దీంతో భూ వివాదం పై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఆర్డీవో, ఎఎస్పీ కీ కమీషన్ ఆదేశించింది. ఇందులో బాగంగా ఆర్డీవో, ఎఎస్పీ గ్రామానికి వెళ్ళి బాధితుడు,తో పాటు భూవివాదంలో సంబందం ఉన్న వారిని కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు లు ఇరువురు అందజేయాలని సూచించారు. వివాదం లో ఉన్న భూమికి కొలతలు నిర్వహించాలని మండల సర్వేయర్ ప్రవీణ్ ను ఆదేశించారు. దీంతో తహశీల్దార్ శ్రీలత ఆధ్వర్యంలో సర్వేయర్ తోపాటు, ఆర్ఐ లు నారాయణ రావు పటేల్, సరస్వతి, రెవెన్యూ సిబ్బంది భూమికి కొలతలు




నిర్వహించె పనుల్లో నిమగ్నమయ్యారు. ఈకార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్ఐ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లోని అఖిల్ ఫర్టి లైజర్స్ రైతుమిత్ర ట్రేడర్స్ దుఖాణాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు.









శుక్రవారం జిల్లా కేంద్రం లోని పంజాబ్ చౌక్ నిఖిల్ ఫర్టిలైజర్, రైతు మిత్ర ట్రీడర్స్ విత్తన షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలిస్తున్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూబీ ఈవానకాలనికి సరిపోయే ప్రత్తి, సోయా తదితర పంటల విత్తనాలు సంవృద్ధిగా ప్రతి డీలర్ల దగ్గర అందుబాటులో ఉంచటం జరిగిందన్నారు . రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని దళారులను నమ్మి మోసపోకూడదని అన్నారు విత్తన డీలర్లకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలనే, విధిగా లాట్ నెంబర్ కూడా రాయాలని ఆదేశించారు. డీలర్లు నకిలి ఎత్తనాలు అమ్మితే కఠిక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులు సైత్తం BT- III ప్రత్తి విత్తనాలకు అనుమతి లేదనీ, ఆదేవిధంగా Loose ' కుల్లా' గా విత్తనాలు కొనకూడదని తెలియజేశారు. పంట చివరిదాకా ' రశీదు భద్రపరించుకోవాలని సూచించారు. గ్లఫో సెట్ గడ్డి మందుకు అనుమతి లేదని దానిని కూడా ఎవరూ కోనుగోలు చేయరాదని అన్నారు. ఎరువుల డిలర్లు e- Pas మషిన్ ద్వారా మాత్రమే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. సరిపడేంతగా ఎరువులు అందుబాటులో ఉన్నాయి కాబట్టి రైతులు ఆందోళన చెందకూడదని కోరారు. విత్తన ఎరువుల డీలర్లు పై నిఘా ఉ ంటుందని, టాస్క్ ఫోర్స్ టీమ్ కు తనిఖీలు సైతం చేస్తున్నారని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట rdo వినోద్ కుమార్, dao శ్రీధర స్వామి, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది

# ఆదిలాబాద్‌లో నిరుపేద మహిళలకు టైలరింగ్ తరగతుల ప్రారంభం









అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ట్రైల్‌బ్లేజర్స్ ఇండియా ఫౌండేషన్, హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (HPCL) సహకారంతో, ఆదిలాబాద్‌లో "నిరుపేద మహిళలకు టైలరింగ్ తరగతులు" కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఏటా 60 మంది మహిళలకు టైలరింగ్ నైపుణ్యాలను అందించడం, స్వావలంబనను పెంపొందించడం స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా వారిని సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు ఈ కార్యక్రమాన్ని సాదు సుందర్ పెదెలి సమన్వయం సహాయ సహకారాలు అందించారన్నారు . గ్రామీణ మహిళలకు డిజైన్, కొలత, కటింగ్ ,కుట్టుపనిలో వృత్తిపరమైన శిక్షణను అందించడం ద్వారా వివిధ దుస్తులు , బ్యాగులు , ఫైల్స్ వంటి చేతితో తయారు చేసిన ఉత్పత్తులను రూపొందించడం ద్వారా వారి అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. ఏడాది పొడవునా జరిగే ఈ శిక్షణ నాలుగు బ్యాచ్‌లలో, ఒక్కో బ్యాచ్‌కు 15 మంది మహిళల చొప్పున, అనుభవజ్ఞులైన బోధకుల మార్గదర్శకత్వంలో నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమం సాంకేతిక నైపుణ్యాలను అందించడానికి మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలోని మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను పెంచడానికి కూడా రూపొందించబడిందన్నారు. నిజామాబాద్ లోని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ రీజినల్ మేనేజర్ ఎస్.ఎస్. శ్రీనివాసు హెచ్‌పిసిఎల్ సిఎస్‌ఆర్ కార్యకలాపాల గురించి వివరించారు., ట్రైల్‌బ్లేజర్స్ ఇండియా ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డి.ఆర్. రాగ్లాండ్ మాట్లాడుతూ, "స్వయం సమృద్ధి సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను అందించడం ద్వారా మహిళలకు సాధికారత కల్పించే దిశగా ఈ చొరవ ఒక అడుగు. HPCL యొక్క ఉదార మద్దతు , మా శిక్షకుల అంకితభావంతో, ఈ కార్యక్రమం ఆదిలాబాద్‌లోని చాలా మంది మహిళల జీవితాల్లో సానుకూల మార్పును తీసుకువస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమం ఈ మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం దిశగా ప్రయాణానికి నాంది పలుకుతుంది, వారు సమాజానికి , ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్ రాథోడ్ ,హెచ్‌పిసిఎల్ మహిళా సమైక్య సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు . జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదచేయనైన

# వీధి వ్యాపారులకు పునరావాసం కల్పించిన ప్రాంతాన్ని పరిశీలించి భరోసా క TX కల్పించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శుక్రవారం జిల్లా కేంద్రం లో వీధి వ్యాపారులకు నూతనంగా పునరావాసం కల్పించిన పాత గణేష్ ధియేటర్ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు పరిశీలించారు. ఈ సందర్భంగా పునరావాసం కల్పించిన చోట సరియైన సౌకర్యాలు ఉన్నాయా, లేవా, వారి పరిస్థితులు ఎలా ఉందో నేరుగా వ్యాపారుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సౌకర్యం, పార్కింగ్ , తదితర ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఒకవేళ తొలగించడం జరిగితే వారి ఇష్టం , అంగీకారం మేరకు చర్చలు జరిపిన పిదప ప్రత్యామ్నాయ పునరావాసం కల్పించి మాత్రమే తొలగించాలని మున్సిపాలిటీ తీర్మానం చేయించడం జరిగిందనీ వీధి వ్యాపారులకు భరోసా కల్పించిన నేపథ్యంలో వీధి వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వినోద్ కుమార్, డిఎస్పి జీవన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, అధికారులు, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం.

గంజాయి సేవించే వారిని కనుగొనందుకు కొత్తగా గంజాయి టెస్టింగ్ కిట్ల వాడకం
రానున్న విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలు, కళాశాలలో యాంటి డ్రగ్ కమిటీల ఏర్పాటు చేయాలి.
మాదకద్రవ్యాలు ప్రజల ఆరోగ్యాన్నీ, భవిష్యత్తును నాశనం చేస్తాయి.
గంజాయి వ్యాపారం చేసిన, సేవించిన, పండించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.
గంజాయి పండించే వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలు.
ఇప్పటివరకు జిల్లాలో 50 గంజాయి కేసులు నమోదు కాగా అందులో దాదాపు
26 కిలోల గంజాయి, 230 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.
మాదకద్రవ్యాల కేసులలో జిల్లాలో ఇప్పటివరకు 90 మంది అరెస్ట్.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: మాదక ద్రవ్యాలను ఉక్కు పాదంతో అని చేయ్యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు మాదకద్రవ్యాలను అరికట్టడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈరోజు భీంపూర్ మండలం తాంసి (కే) గ్రామం లో మంచి కంటి అశోక్ మరియు ఓంకార్ల వ్యవసాయ భూమిలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారని వెళ్లగా 30 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకొని వారిద్దరిపై భీంపురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి ని అరికట్టడానికి జిల్లా పోలీసు సిబ్బంది షీ టీం సిబ్బంది ప్రత్యేకంగా గ్రామ గ్రామీణ పోలీసు మీకోసం కార్యక్రమాల నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తుంది. ప్రజలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈరోజు వరకు జిల్లాలో దాదాపు 50 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 107 మంది పై కేసులు కాగా ఇప్పటివరకు 90 మంది అరెస్టు అయ్యారని వారి వద్ద నుండి దాదాపు 26 కిలోల ఎండు గంజాయి, 230 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు . గంజాయిని అరికట్టేందుకు ప్రత్యేకంగా కళాశాలలో విద్యా ప్రాంగణాలలో విద్యార్థులు, పోలీసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గంజాయిని సేవించడం, పండించడం, వర్తకం చేయడం, వ్యాపారం చేయడం లాంటివి నిషేధంగా వాటిని నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతూ జిల్లాలో గంజాయిని రూపమాపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయిని సేవించిన వారిని పట్టుకునేందుకు ప్రత్యేకంగా గంజాయి కిట్లను ఉపయోగిస్తూ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు ఎలాంటివి అందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా కలెక్టర్ గారికి నివేదిక సమర్పించినట్లు తెలిపారు. ఎలాంటి సమాచారాన్ని మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో అందించబడిన వాట్సప్ ద్వారా 8712659973 నెంబర్ కి అందించవచ్చు, ఈ నెంబర్ జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో ఉంటుంది. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి తెలిపారు.



జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్

# చట్టాలలో ఉన్న లోసుగులను ఆసరాగా తీసుకొని నాన్ ట్రైబ్స్ పై కేసులు వారి వద్ద బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరి వ్యక్తుల అరెస్టు, రిమాండ్ - ఉట్నూరు సిఐ జి మొగిలి.

ఇంద్రవెల్లి మండలం నాన్ ట్రైబ్స్ పై కావాలనే కేసులు నమోదు చేస్తూ
బెదిరింపులకు మరియు బ్లాక్ మెలింగ్ పాల్పడుతున్న ఇద్దరు నిందితులు.
ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు.

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్

నిందితులు

A1) గవందే బిపిన్ కుమార్ ఏ విపిన్ s/o మాధవ్, గుడిహత్నూర్.

A2) మెస్రం ఆనందరావు s/o సూర్య భాను,శాంతి నగర్, అదిలాబాద్.

ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలో నివసిస్తున్న నాన్ ట్రైబ్స్ సాధారణంగా బాండ్ పై క్రయవిక్రయాలను నిర్వహిస్తూ ఉంటారు, ఇది చట్ట విరుద్ధం అయినా నివాసానికి, మరియు గ్రామ మండల అభివృద్ధికి అందరి సమిష్టి కృషి తోడుపడుతుందని సమాజంలో ఉన్న వాస్తవం. ఈ సందర్భంలో చట్టంలో ఉన్న లొసుగులను వాడుకొని ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నివసిస్తూ, ఇళ్లను మరియు వాణిజ్య సముదాయాలను నిర్మించుకుంటున్న నాన్ ట్రైబ్స్ పై ఐటిడిఎ ద్వారా నోటీసులను పంపించి, వాటిని రాజీ కుదుర్చుకుంటానని తెలుపుతూ, వారి వద్ద నుండి అక్రమంగా డబ్బులను వసూలు చేస్తున్న ఇద్దరిపై ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్రవెల్లి మండలం నందు కేసు నమోదు అయిందని ఉట్నూర్ సీఐ జి మొగిలి తెలిపారు. వివరాలలో ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అడవు చంపదరావు ఫిర్యాదు మేరకు 2023 సంవత్సరంలో ఐటీడీఏ నందు మెస్రం ఆనందరావు మరియు గవందే బిపిన్ కుమార్ ఏ విపిన్ లు ఐటిడిఏ ఏజెన్సీ ఏరియా నందు ఆడావు చెంపత రావు నిర్మించిన వాణిజ్య నిర్మాణాన్ని పై ఐటిడిఏ కోర్టు నందు ఫిర్యాదు నమోదు చేయగా, ఈ సందర్భంలో ఇరువురు నిందితులు అడవు చెంపత రావు ను కలిసి ఫిర్యాదును వెనక్కి తీసుకుంటామని తెలియజేస్తూ వారి వద్ద నుండి రెండు లక్షల వసూలు చేయడం జరిగిందని, అదేవిధంగా ఇంద్రవెల్లి పబ్లిక్ స్కూల్ యజమాని వద్ద అదే సంవత్సరం రెండు లక్షల వసూలు చేయడం జరిగిందని దర్యాప్తులో తేలిందని సిఐ గారు తెలిపారు. ఈ ఇరువురు నిందితులు ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న నాన్ ట్రైబ్స్ అందరూ కలిసి 20 లక్షల ను తనకు ఇవ్వాలని లేనియెడల ఐటీడీఏ నందు కేసులు నమోదు చేస్తానని బెదిరింపులకు పాల్పడడం జరిగిందని తెలిపారు. మెస్రం ఆనందరావు ఇంద్రవెల్లి ప్రాంతంలోని మరికొంతమందికి నాన్ ట్రైబ్స్ కు నోటీసులను పంపడం జరిగిందని విచారణలో తేలింది అని తెలిపారు. వీరిపై ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. వీరి ఇరువురిని గురువారం అరెస్టు చేసి జిల్లా జైలుకు జ్యాడిషియల్ రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ అరెస్టు ఇంద్రవెల్లి ఎస్సై సాయన్న, సిబ్బంది సమక్షంలో జరిగింది. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం పైన, లేదా అక్రమాలు, అన్యాయం జరిగిన సమాచారం కైనా, ఫిర్యాదులకైనా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారు ప్రత్యేకంగా ప్రారంభించిన మెసేజ్ యువర్ ఎస్పీ

మొబైల్ నెంబర్ 8712659973 కి సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.






# హీరోయిన్ చెల్లి.. మళ్లీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

# హర్రర్ కనకరాజు కోసం జాంబీ ఐటెం...!


కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. వరుణ్ తేజ్ హీరోగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న హర్రర్ కామెడీ మూవీ 'కొరియన్ కనకరాజు'. ఈ సినిమాను ఇటీవల ప్రారంభించారు. కొన్ని రోజుల క్రితం సినిమా షూటింగ్ ప్రారంభంకు సంబంధించిన వీడియోను విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. అనౌన్స్మెంట్ వీడియోతోనే సోషల్ మీడియాలో సినిమా గురించి పాజిటివ్ బజ్ కలిగేలా మేకర్స్ చేశారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్‌తో పాటు కీలక పాత్రలో కమెడియన్ సత్య కనిపించబోతున్నాడు. అనౌన్స్మెంట్ వీడియలో ఆయన కామెడీ నవ్వు తెప్పించింది. ఈ మధ్య కాలంలో సత్య నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కుతోంది. అతడి కామెడీకి మంచి మార్కులు దక్కుతున్నాయి. అందుకే ఈ సినిమాలో ఆయన కామెడీ ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి. కొరియన్ కనకరాజు సినిమాలో వరుణ్ తేజ్‌కి జోడీగా రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే ఆమె షూటింగ్‌లో పాల్గొన్నట్లు సమాచారం అందుతోంది. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా కనిపించబోతుంది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు దక్ష నాగర్కర్. ఆ మధ్య తేజ సజ్జా, ప్రశాంత్ వర్మల కాంబోలో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాలో హీరోయిన్‌గా నటించి మెప్పించిన దక్ష ఆ తర్వాత పలు సినిమాల్లో చిన్నా చితకా పాత్రల్లో కనిపిస్తూ వస్తుంది. ఆ మధ్య నాగార్జున, నాగ చైతన్య



సినిమా బంగార్రాజులో ప్రత్యేక పాటలో కనిపించడం ద్వారా మరింత పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆయన మాటను ఇప్పటికీ ఫాలో అవుతున్నా గత ఏడాది లవ్ మి, స్వాగ్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు తాజాగా కొరియన్ కనకరాజు సినిమాలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా కాకుండా ఒక ఐటెం సాంగ్‌లో ఈమె కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఈమధ్య కాలంలో ఐటెం సాంగ్స్‌లో హీరోయిన్స్ నటిస్తున్నారు. ఐటెం సాంగ్స్ చేసిన హీరోయిన్స్‌కి మంచి గుర్తింపు లభిస్తుంది. కనుక దక్ష నాగర్కర్‌కి కచ్చితంగా మంచి స్పందన వచ్చే అవకాశాలు ఉన్నాయి. మేర్లపాక గాంధీ మంచి కాన్సెప్ట్ ఓరియంటెడ్ సినిమాలను చేస్తాడనే టాక్ ఉంది.

# డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం

సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్



2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com